# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 12, నవంబర్ 2023 | 8 పేజీలు




## జిల్లా అంతటా..
## దీపావళి సందడి

బంతి పువ్వులకు భారీగా డిమాండ్

ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి



వివరాలు 4వ పేజీలో...



2వ పేజీలో...

# గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు

**మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన కొండూరి సుధాకర్, సున్నం నాగమణి**

ఖమ్మం, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీకి రోజుకో షాక్ తగులుతుంది. ఆ పార్టీ ముఖ్యనేతలు వరుసగా కారు ఎక్కుతుండటంతో కాంగ్రెస్ క్యాడర్ గందరగోళానికి గురువుతున్నారు. నిన్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి అనుచరుడు, ఓయూ విద్యార్థి జేఏసీ నేత



2వ పేజీలో...

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పనిచేయాలి

## అధికారులకు ఎన్నికల పరిశీలకుల ఆదేశాలు

ఖమ్మం,నవంబర్ 11, ప్రభాతవార్త ః

జిల్లాలోని 5నియోజకవర్గాలలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సత్యేంద్రసింగ్ (సత్తుపల్లి నియోజకవర్గం), తుషార్‌కాంత మహంతి (ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలు), కానా రామ్ (మధిర, వైరా నియోజకవర్గాలు) తెలిపారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల పనులపై సమీక్షించారు.




## గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇరవై నాలుగు గంటలు కూడా గడవక ముందే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు తాజాగా మరో షాక్ తగిలింది. భట్టి ప్రధాన అనుచరురాలు, అశ్వారావుపేట జడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి, పొంగులేటి ముఖ్య అనుచరుడు కొండూరి సుధాకర్‌లు శనివారం ప్రగతిభవన్‌లో బీఆర్ఎసన వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దగ్గర ఉండి మరీ కేటీఆర్ చేత పార్టీ కండువాలు కప్పించారు. సీఎల్పీ నేత భట్టి తన వర్గం నుంచి సున్నం నాగమణికి అశ్వారవుపేట కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించారు. మరో వైపు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకుని, సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండూరి సుధాకర్ పేరును.. ఆయన నమ్ముకున్న నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏఐసిసి పరిశీలన దాకా తీసుకెళ్లారు. కానీ ఈ ఇద్దరు నేతలు తమ అనుచరులకు టికెట్ ఇప్పించలేకపోయారు. తమ నేతలు టికెట్ పేరుతో తమను వాడుకుని వదిలేశారని ఆరోపిస్తూ ఈ ఇద్దరు నేతలు బీఆర్ఎస్ పార్టీని ఆశ్రయించారు. గులాబీ పార్టీతోనే తమ రాజకీయ భవిష్యత్తు కొనసాగుతుందని ప్రకటిస్తూ..యువనేత కేటీంఆర్‌చేత కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రోజుకో నేత పార్టీని వీడుతుండటతో ఆ పార్టీ క్యాడర్ నైరాశ్యానికి గురవుతున్నారు. ఇంకా ముందు ముందు ఎన్ని షాకులు తగులుతాయో అని ఆ పార్టీ నేతలు బెంబేలెత్తుతున్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... జిల్లాలోని ఎన్నికల నియామవళి ఉల్లంఘన జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, గతంలో జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత ఎన్నికల విధులను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలీస్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ పర్సంటేజ్‌ని పెంచేలా చూసుకోవాలని నేటి నుండి ఎన్నికల పనులు ముగిసే వరకు చేపట్టాల్సిన పనులు, అంశాలపై సమీక్షించుకోవాలని అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకు ఖాతాల ద్వారా ఎక్కువ మొత్తం లేదా ఎక్కు సార్లు జరిపిన లావాదేవీలపై దృష్టి




సారించి ప్రతిరోజు నివేదికలను అందజేయాలని అన్నారు. వైన్ షాపులపై నిఘా ఉంచి మద్యం అమ్మకాలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరగకుండా ఎఫ్ఎస్టీ, విఎస్ఎస్టీ బృందాల నిఘా పెంచాలని 100శాతం పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలో ఎన్నికల ఏర్పాట్ల చర్యలపై పరిశీలకులకు వివరించారు. జిల్లాలో 18సంవత్సరాలు నిండిన నూతన ఓటర్ల నమోదు కొరకు నియోజకవర్గం వారిగీ ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, వికలాంగులు, సీనియర్ సిటిజన్లే కొరకు ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని, హోమ్ ఓటింగ్‌లో భాగంగా బీఎల్‌వోల ద్వారా ఫామ్ 12 డీలను అందించడం జరిగిందని, ఇందుకు నియోజకవర్గం వారీగా నోడల్ అధికారులను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న ఓటర్లకు గుర్తింపు కార్డులను పోస్టు ద్వారా ఓటరుకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 390క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని ఆయా నియోజకవర్గాల ఆర్‌వోలకు ఈవిఎం, వివిపాట్, సీయులను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే విధంగా అనుమతులు జాతీ లో ఆలస్యం జరగకుండా చూడడంతో పాటు ఉల్లంఘనలపై కూడా త్వరితగతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నోడల్ అధికారులు ఇప్పటివరకు చేపట్టిన పనులు పురోగతి గురించి పరిశీలకులు నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

*బీబీనగర్, నవంబర్ 11 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు తనవంతు సహాయంగా అదే గ్రామానికి చెందిన మల్కాజిగిరిలో నివాసం ఉంటున్న మార్త సత్తయ్య కుమారుడు మార్త చంద్రమోహన్, మార్త దయానంద్, మార్త కృష్ణల కుటుంబ సభ్యులు ఆలయాన్ని సందర్శించి తనవంతు సహాయంగా రూ.లక్ష పదహారులను విరాళంగా శనివారం అందజేశారు. అదే విధంగా వెంకిర్యాల గ్రామస్తులు సాంబ లింగయ్య-వరలక్ష్మమ్మల కుమారులు సాంబ లక్ష్మయ్య-సుశీల, సాంబ లింగం-విజయ, సాంబ సాయికుమార్-అఖిల, సాంబ ఉదయ్‌కుమార్, ప్రణిత్, యాషిక్‌లు ఆలయ పనులకు సమకూర్చిన రూ.50 వేలను ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు, ధర్మకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, సింగిల్‌విండో



డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, సోము రమేష్ కురుమ, డబ్బీకార్ రాజేశ్వర్, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాధాచార్యులు, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, టంగుటూరి భరత్, తమ్మలి ఇస్తారి యాదవ్, సిలువేరు భానుప్రసాద్, పొట్టినగారి పూస కిట్టు, భద్రి తదితరులున్నారు.

## నారాయణరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 11:*



హాలియా మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి వద్దిరెడ్డి నారాయణరెడ్డి శనివారం గుండెపోటుతో మృతి చెందడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీకోటిరెడ్డి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకట్‌రెడ్డికి మనోధైర్యాన్ని కల్పించి తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బీఅర్ఎస్, కాంగ్రెస్ నాయకులు సాదం సంపత్ కుమార్, యడవల్లి విజయేందర్‌రెడ్డి, యడవల్లి మహేందర్‌రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, బాణావత్ బాబురావునాయక్, కుందూరు వెంకట్‌రెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, సురభి రాఒంబాబు, సైదులు, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, అల్లి పెద్దిరాజు, బిక్షనాయక్, కూన్‌రడ్డి భాస్కర్‌రెడ్డి, చాపల వెంకన్న,పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభకు తరలివెళ్లిన మాదిగలు

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 11:** హైదరాబాద్‌లో పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు శనివారం అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాదిగలు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈసారైన పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదించి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జ్ గడుసు సైదీష్, బూడిద విజయ్, ఊరే వెంకన్న, నకిరేకంటి సైదులు, గార్లపాటి చిన్నశేఖర్, అందుగుల రాజీవ్, లోకాసని విజయ్, బూడిద రవి, రమేష్, ఏసు, మందా సైదులురావుగౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్,నవంబర్ 11, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్నన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతుడు నర్సింహా కుటుంబ సభ్యుల కోసం సమకూర్చిన రూ. 10వేలు నగదును ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పోలగాని స్వామి, మర్రి అబ్బయ్య, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, రాచమల్ల వెంకన్న, నరేష్, బోయ స్వామి, మాదగాని నరేష్, ఊగుడు పాండు, శివశెట్టి రమణ, రూపని ఎల్లయ్య, వెంకన్న, మర్రి రమేష్, అశోక్, సత్తయ్య, రొయ్య వెంకయ్య, మందుగుల నర్సింహా, బత్తుల భిక్షం, మర్రి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మాజి ఎంపిటిసి రామలింగయ్యకు పల్లె రవికుమార్‌గౌడ్ నివాళి

### ...ఆర్థిక సహాయం అందజేత

*చండూరు రూరల్,11నవంబర్,ప్రభాతవార్త:*

బోడంగిపర్తి గ్రామ మాజి ఎంపిటిసి సభ్యులు , కల్లుగీత సొసైటీ నాయకులు , బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొమ్మరగోని రామలింగయ్య ముదిరాజ్ శుక్రవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుండి పడి మృతి చెందారు. మృతుడు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తుండేవాడు. శనివారం రామలింగయ్య భౌతికకాయానికి రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అంత్యక్రియల్లో ఆద్యంతం పల్లె రవికుమార్ పాల్గొని తన అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరి సత్తయ్య, వట్టికోటి శ్రీనివాస్ మండల నాయకులు సరికొండ ముత్యాలు, పందుల భిక్షం,వరికుప్పల సురేష్ ఉన్నారు.

## ఎమ్మెల్యే భర్త హరిసింగ్ మోసం చేశారు



ఇల్లందు,అర్బన్,నవంబర11, ప్రభాతవార్త: ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్ మాకు ఇవ్వాలసిన డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని డబ్బులు ఇవ్వమని అడిగితే మీకు నచ్చింది చేసుకోమంటుబెదిరిస్తున్నట్లు బాధితులు గడిపిర్తి శ్రీను,అయన భార్య,దమ్మాలపాటి ప్రసాద్‌లు ఆరోపించారు.ఈ మేరకు వారి స్వగృహంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ,తమది వ్యవసాయ కుటుంబం అని,ఎమ్మెల్యే భర్త హరిసింగ్ మహబుబాద్ వద్ద తనతోపాటు మరో ఇద్దరు మొత్తం నలుగురం కలిసిరెండు ఎకరా భూమిని కొనుగోలు చేసామన్నారు.అయితే ఇట్టి భూమిపై మాకు తెలియకుండా బ్యాంక్‌లో లోన్ తీసుకున్నడన్నారు.ఇది తెలిసి తాము తప్పకోవాలని అనుకోని నిర్ణయించుకోగా మాకు ఇవ్వవాల్సిన డబ్బును తిరిగి ఇవ్వాలని అడుగగా ఇవ్వాల్సిన రూ.55 లక్షల్లో రూ.30లక్షలుఇచ్చారన్నారు.మిగిలిన రూ.25 లక్షలను ఇవ్వమని అడిగితే నేను ఇవ్వను నీకు నచ్చింది చేసుకోమని బెరిస్తున్నట్లు వాపోయ్యారు.మాకు డబ్బులు ఇచ్చేవిషయమై రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,కోనేరు చిన్ని,సత్యవతితి రాథోడ్,ఎంపీ కవిత సమక్షంలో పంచాయతి చేయగ ఇస్తామని ఒప్పుకోనినేడు ఇవ్వనంటు బెదరిస్తున్నట్లు వాపోయ్యారు.గతంలో తాము చాల మందిని ఇలానే చేసామని ఎక్కువ మాట్లాడుతే లారీతో గుద్ది చంపిస్తామని గతంలోఇలా చాలా చేసామని బెరిస్తున్నట్లు ఆరోపించారు.ఎమ్మెల్యే భర్త హరిసింగ్‌తో మాకు.మాకుటుంబానికి ప్రాణహని ఉందన్నారు,మా డబ్బులు మాకుఇవ్వకుంటే ఆందోళన చేస్తామని ఎంత దూరమైన పోతామని తెలిపారు.

## ప్రధాని మోదీ దళిత ద్రోహి

ఇల్లందు,అర్బన్,నవంబర11, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ మోసం చేస్తు వచ్చారని టీఎమ్మార్పీఎస్ జీల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్ ఆరోపించారు.నేడు తెలంగాణలోజరిగే ఎన్నికల సందర్భంగ మాదిగల సభను ఏర్పాటు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నడన్నారు.తాము అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణచేస్తామని చెప్పిన బిజేపి ప్రభుత్వం,ప్రదాని మోదీ పదేళ్ళలైన ఎస్సీ వర్గీకరణ విషయంలో చర్యలు తీసుకోలేదన్నారు.నేడు ఎన్నికల్లో లబ్దిపొందేందుకుఎస్సీ వర్గీకరణను అడ్డుపెట్టుకోని తెలంగాణలో జరిగే మాదిగల సమావేశాని వస్తున్నడన్నారు.మోదీ మాయమాటలు దళితులు నమ్మొద్దోన్నారు.




## మాజీ సర్పంచ్ విశ్వనాధంకు పలువురు నివాళులు





తల్లాడ, నవంబర్ 11, ప్రభాతవార్త తల్లాడ మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ నేరెళ్ళ విశ్వనాధంకు పలువురు నివాళులర్పించారు. శనివారం విశ్వనాధం పార్ధీవదేహాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, జక్కంపూడి కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా విశ్వేశ్వరరావు నివాళులర్పించారు. విశ్వనాధం రాజకీయాల్లో ఉన్నంత వరకు హుందాగా వ్యవహరించారని పలువురు వ్యాఖ్యానించారు. విశ్వనాధం కుమారుడు చిన్న స్వామిని పరామర్శించారు. అవయవదానం చేసి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వేమిశెట్టి నాగన్న, నంబూరి నారాయణ రావు, మోహన్‌రావు, భద్రరాజు, డి. వెంకటలాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, విశ్వనాధం సమకాలికులు కాపా అప్పాయ్య, కాపా రామారావు, గోవిందు శ్రీను, కేతేపల్లి భాస్కరరావు, జవ్వాజి బ్రదర్స్, దారా శ్రీను, గోపిశెట్టి వెంకటేశ్వర్లు మణికంత నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



## అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కారేపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త : మండలంలోని పేరుపల్లి గ్రామానికి చెందిన పప్పుల ప్రవీణ్ అనే వ్యక్తి అనుమతులు తీసుకోకుండా బాణాసంచా అమ్మకాలు కొనసాగిస్తున్న క్రమంలో శనివారం కారేపల్లి పోలీసులు అతని షాప్‌పై దాడి చేసి పోలీసులు కేసు నమోదు చేశారు. కారేపల్లి ఎస్సై పి రామారావు కథనం ప్రకారం... ఏలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తున్న క్రమంలో ప్రవీణ్ వద్ద రూ. 24వేలు విలువ కలిగినటువంటి బాణాసంచా సామాగ్రి ఉందన్నారు. అనుమతి లేకుండా విక్రయించటం నేరమన్నారు. ఎవరైనా మండలంలో ఏలాంటి అనుమతులు తీసుకోకుండా బాణసంచా విక్రయించరాదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కారేపల్లిలో గల స్దానిక జూనియర్ కళాశాలలో బాణసంచా దుకాణ సముదాయాలు అనుమతులతో పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## రావూరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త గణేష్‌పాడు ఎంపిటిసి రావూరి రత్నకుమారి మామ నాగరత్నం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం నిర్వహించిన వారి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నాగరత్నం చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదా చెన్నారావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, నాయకులు లగడపాటి శ్రీనివాసరావు, కేశవులు, గ్రామ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రయ్య మృతి తీరని లోటు

కామేపల్లి,నవంబర్ 11, ప్రభాతవార్త : కామేపల్లి కి చెందిన బండి భద్రయ్య మృతదేహంకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సింహారెడ్డి, వ దమ్మాలపాటి సత్యనారాయణ, ఒడబోతు గోపిరెడ్డి, ఏపూరి మహేందర్‌కుమార్, రామ్‌రెడ్డి జగన్నా థరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, దేవుళ్ళ రామకృష్ణ,గుజ్జర్లపూడి రాం బాబు, భూక్యా లాలు నాయక్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల అప్పా రావు, దీవెల రంగయ్య, చల్ల శ్రీరాములు, గందు సాగర్ పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను తనిఖీ చేసిన అబ్జర్వర్



అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త: అశ్వారావుపేట ఎస్టీ నియోజకవర్గానికి గాను ఎన్నికల సాధారణ అబ్జర్వర్‌గా ఎస్ గణేష్ నియామకం కాబడ్డారు. ఈ మేరకు శనివారం ఆయన అశ్వారావుపేటలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు, పోలంగ్ కేంద్రాలను, అంతరాష్ట్ర చెక్‌పోస్టు, ఆర్‌టిఎ చెక్‌పోస్టులతో పాటు స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించి తనిఖీ చేశారు. స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంబాబును ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత ఏర్పాట్లు, పోలింగ్ బూత్‌ల వద్ద వసతుల గురించి ఆరా తీశారు. ఈయన ఇల్లందులోని సింగరేణి గెస్ట్‌హౌస్ లక్ష్మిదేవిపల్లిలో పని దినములలో సాయంత్రం 4గంటల నుండి 5 గంటల వరకూ ప్రజలకు అందుబాటులో ఉంటారని సమాచారం కొరకు 6303715534 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా ఆర్‌ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగారావు కుటుంబానికి పరామర్శ

దమ్మపేట ఏజెన్సీ,నవంబర్ 11, ప్రభాతవార్త: మండలంలోని నాచారం గ్రామానికి చెందిన నరుకుళ్ల రంగారావు కుటుంబాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్ శనివారం పరామర్శించారు. రంగారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రంగారావు కుమారుడు త్రినాథ్ స్పెషల్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతికిగల కారణాలను త్రినాథ్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గౌరిశంకర్ వెంట అన్నపురెడ్డిపల్లి శివాలయం ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## బెల్ట్ షాపులు పై ఎక్సైజ్ అధికారులు దాడులు

తిరుమలాయపాలెం/కూసుమంచి, నవంబర్ 11, ప్రభాతవార్త : తెలంగాన రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో అక్రమ మద్యం పై ఉక్కు పాదం మోపాలన్న ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం పాలేరు నియోజకవర్గంలోని బెల్ట్ షాపులపై దాడులు కొనసాగుతాయని సీఐ రాజిరెడ్డి శనివారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, దమ్మాయిగూడెం, బీరోలు, తెట్లపాడు పలు గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి పలు బెల్ట్ షాపులలో మద్యాన్ని స్వాదీనపరుచుకున్నారు. అనంతరం వారిపై జరిమానా విధించారు. పాలేరు నియోజకవర్గంలో అక్రమ మద్యం నిర్వహిస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని, ఇప్పటికే బెల్ట్ షాపుల యాజమాన్యాన్ని బైండోవర్ చేశామని, మరల అక్రమ విక్రయాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గంజాయి పట్టివేత



వైరా,నవంబర్11,ప్రభాతవార్త: వైరా బస్టాండ్‌లో రూ.1.50లక్షల విలువ గల 15 కేజీలు గంజాయి పట్టుకున్నారు. భద్రాచలం డిపోలో చత్తీస్‌ఘడ్ నుండి ఖమ్మం వైపు ప్రయాణిస్తున్న శివ, అఖిల్ ఇద్దరు యువకుల వద్ద మూడు బ్యాగుల్లో గంజాయి పట్టుకున్నారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బెల్ట్ షాపులలో మద్యం స్వాధీనం ఇరువురిపై కేసు నమోదు

కారేపల్లి,నవంబర్ 11, ప్రభాతవార్త :



కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు, గేటు రేలకాలపల్లి గ్రామాలలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు బెల్టు షాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై బి రమణ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన బిక్కులాలు, గేట్ రేలకాయలపల్లికి చెందిన బాలాజీ మద్యం నిల్వ ఉంచి విక్రయించిన వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## నాటుసారా,మద్యం విక్రయదారులపై ఎక్సైజ్ అధికారులు దాడులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం ఆధ్వర్యంలో శనివారం దుమ్ముగూడెం మండలంలో నాటుసారా విక్రయదారులు, అక్రమ మద్యం అమ్మకం దారులపై దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని పర్ణశాల, జిన్నెలగూడెం, నర్సాపురం, తదితర గ్రామాల్లో అక్రమంగా నాటుసారా అమ్ముతున్నారనే సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 40 లీటర్‌ల నాటుసారాను ఎక్సైజ్ అధికారులు స్వాధీన పరుచుకున్నారు. అలాగే అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై దాడులు నిర్వహించి 100 క్వార్టర్‌ల మద్యాన్ని స్వాధీన పరుచుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై మురళీకృష్ణ, పాల్గొన్నారు.




# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలన

## ఎన్నికల పరిశీలకులు సతేంద్రసింగ్

**ఖమ్మం,నవంబర్ 11, (ప్రభాతవార్త) :** శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాటులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన మోడల్ కౌంటింగ్ కేంద్రాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు సతేంద్రసింగ్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌లతో కలిసి శనివారం పరిశీలించారు. ఈవిఎం స్ట్రాంగ్ రూమ్, ఈవిఎం భద్రపరిచే ర్యాక్‌లు పరిశీలించారు. కిటికీలు, భద్రతను పరిశీలించారు. మోడల్ కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి టేబుల్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్, ఏజంట్ల టేబుళ్ళు పరిశీలించారు. లెక్కింపు కొరకు ఏర్పాటు చేసిన 14టేబుళ్ళు, రాజకీయ పార్టీల ఏజెంట్లు చూడడానికి వీలుగా ఏర్పాటు చేసిన బ్యారికేట్, టేబుళ్ళను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ కేంద్రానికి ఈవిఎంల రవాణా, రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారుల ప్రవేశం, అభ్యర్థుల, అభ్యర్థుల ఏజెంట్ల ప్రవేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు టేబుళ్ళ ఏర్పాటు, భద్రత, ఈవిఎంల కదలికలు, సిబ్బంది, అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్ల కదలికలపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, బి సత్యప్రసాద్, మధుసూదన్‌నాయక్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, అదనపు డీసీపీ ప్రసాద్‌రావు, ఆర్డీవోలు జి గణేష్, అశోక్, చక్రవర్తి, ఎస్డీసీ ఎం రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఏసీపీలు గణేష్, బస్వారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్‌ప్రసాద్, ఏఈఈ విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రెజొనెన్స్ శ్రీనగర్‌లో దీపావళి వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 11, (ప్రభాతవార్త) :**




స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ దీపావళిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని, కాలుష్యాన్ని నిర్మూలించాలని ప్రత్యేకంగా తెలిపారు. దీపావళి ప్రత్యేకతను తెలియజేస్తూ చెడుపై మంచి విజయానికి సూచకంగా దీపావళిని జరుపుకుంటారని అందరి జీవితాలలో అంధకారం తొలిగి వెలుగులు నిండాలని సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని పర్యావరణ హితమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకోవాలని విద్యార్థులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు సెంటినరీ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి: బిఎంఎస్

**కొత్తగూడెం ప్రభాతవార్త:**



శనివారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఏబీకేఎంఎస్-బీఎంఎస్ నాయకులు పి.మాధవ నాయక్, ఏబీకేఎంఎస్ కార్యదర్శి జేబీసీసీఐ అండ్ సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ సభ్యులు, ఏరియా ఉపాధ్యక్షులు, మొగిలిపాక రవి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సాలెం రాజుని కలిసి సత్తుపల్లి జేవియర్ ఓసి, కిష్టారం ఓసి కార్మికుల కాలనీ పీవీ నరసింహారావు సెంటినరి కాలనీ నందు పలు సమస్యలపై వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.. సానుకూలంగా స్పందించి ఏరియా సివిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌కి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఎక్స్‌లెంట్‌లో మాక్ ఎలక్షన్స్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11 :**



మణుగూరు మండలం బొంబాయి కాలనీ ఎక్స్‌లెంట్ స్కూల్ నందు శనివారం మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఎన్నికల గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. తొలుత ఎన్నికల ప్రకటన విడుదలతోపాటు పోటీలో ఉన్న వారి వివరాలు, కేటాయించిన గుర్తులు మద్దతు దారులతో కలిసి ప్రచారం నిర్వహించారు. తర్వాత ఎన్నికల్లో ఓటింగ్ నిర్వహించి, ఓట్లు లెక్కింపు, గెలిచిన అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఎండీ ఖాదర్, యూసఫ్, జేఎం ఖాన్, బాను ఖాన్, గబ్బర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలకేంద్రంలో బాణసంచా దుకాణాలు ఏర్పాటు

**అశ్వాపురం,నవంబర్11,ప్రభాతవార్త.** దీపావళి సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వ్యాపారులు శనివారం రెండు బాణసంచా దుకాణాలను ఏర్పాటుచేశారు. అధికారుల నుండి అన్ని అనుమతులు పొందిన దుకాణ దారులు శనివారం నుండే అమ్మకాలను ప్రారంభించినట్లు తెలిపారు. 24 పంచాయతీల ప్రజలకు అందుబాటులో వుండేం దుకు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# మార్కెట్‌లో దీపావళి సందడి

**-బంతి పువ్వులకు భారీగా డిమాండ్**

**-ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి**

**ఖమ్మం, ప్రభాతవార్త**

మార్కెట్‌లో దీపావళి పండుగ సందడి నెలకొంది. బట్టల దుకాణాలతో పాటు పువ్వులు, టపాసుల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. పూల ధరలకు ఆకస్మాత్తుగా రెక్కలొచ్చాయి. రెండ్రోజుల నుంచి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. అలాగే పూజా సామగ్రితో పాటు పండ్లకు గిరాకీ పెరిగింది. దీపావళి పండుగ నేపథ్యంలో ధరలు మండుతున్నాయి. పువ్వులు కిలో రూ.50 నుంచి రూ.100ల పైగా ధరలు పలుకుతున్నాయి. పండుగ వేళ నోములు, ఇండ్లు, దుకాణాలు, కార్యాలయాలతో పాటు అలంకరణలో పూల వినియోగం పెరగడంతో వీటికి బాగా డిమాండ్ ఏర్పడుతోంది. అయితే డిమాండ్‌కు తగిన విధంగా పువ్వులు మార్కెట్‌కు రాకపోవడంతో ధరలను అమాంతం పెంచేసి విక్రయిస్తున్నారు.

దీపావళి పండుగ సందర్భంగా ఎక్కువగా వినియోగించే చామంతి, బంతి పూలు వివిధ ప్రాంతాన నుంచి వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడకు దిగుమతి చేసుకుంటున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పూలను దిగుబడి చేసుకోవడం వల్ల ట్రాన్స్ పోర్టు, తదితర ఖర్చుల కారణంగా ధరలు పెరుగుతున్నాయి.

**పూలలో రకాలు ఎన్నో...**

చందమామ, రాజావైట్, ఆస్టల్, రెడ్ వంటి ఎన్నో రంగు రంగుల్లో చామంతి పూలు లభిస్తున్నాయి. బంతిలో ఎల్లో, రెడ్‌తో పాటు కాగడం మల్లె, మల్లెపూలు రకరకాల పూలకు భలే డిమాండ్ పలుకుతోంది. కనకాంబరం కొరత వల్ల రూ.600 వరకు ఉన్న పూల ధర ఏకంగా రూ.1200 వరకు ఎగబాకింది. కాగడమల్లె, మల్లె పరిస్థితి కూడా అదేవిధంగా మారింది. అయితే దీపావళికి లక్ష్మీపూజలు పూజలతో పాటు వ్యాపారసముదాయాలు, గృహ అలంకరణకు ఎక్కువ మొత్తంలో పూలను కొనుగోలు చేస్తున్నారు



**నేడు దీపావళి వ్రతం...**

దీపావళి పర్వదినం సందర్భంగా ప్రజలలో దీపావళి వ్రతం(నోములు) ఆదివారం నాడే కార్యక్రమం చేసుకోవాలని కుంకుమేశ్వరస్వామి అర్చకులు కోమల్లపల్లి సంపత్ కుమార్ శర్మ తెలిపారు. శనివారం మాట్లాడుతూ ప్రజలలో దీపావళి నోములు ఏ రోజులలో నిర్వహించుకోవాలో అయోమయంలో ఉన్న దృష్ట్యా ఆశ్వయుజ అమావాస్య ఆదివారం రోజున శ్రీకేదరేశ్వర వ్రతములు(నోములు) చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఆదివారం భక్తులు, ప్రజలు హారతులు, ధనలక్ష్మీ పూజ జరుపుకోవాలని అన్నారు. అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు.. దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల అమ్మకాలు పెరగడంతో అదే అదునుగా భావించిన వ్యాపారులు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం వస్తువులను అమ్మే విషయంలో జీఎస్టీని అమలు చేస్తుండగా టపాకాయల విషయంలో జీఎస్టీ బిల్లులే తేకపోవడం విశేషం. ఎమ్మార్పీ రేటు ప్రకారం ప్రభుత్వం వస్తువులపై పన్నులు విధించే అవకాశం ఉండగా టపాకాయల విషయంలో ఎమ్మార్పి రేటుకు అమ్మకాలు ఎలాంటి పొంతన లేకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారుల నుండి డబ్బులు అదనంగా వసూలు చేస్తున్నారు. అలాగే పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా టపాకాయల దుకాణాలను పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయాలనే పోలీస్ శాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దుకాణాలను ఏర్పాటు చేశారు. కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకొని యథేచ్ఛగా అమ్ముకుంటున్నారు. పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాలతో పాటు పూల దుకాణాలు, మిఠాయి దుకాణాలు ప్రజలతో కిటకిటలాడుతున్నాయి. కాగా లపాకాయల అమ్మకాల విషయంలో అధికారులు స్పందించి అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారి పుస్తక ఆవిష్కరణ



లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త: యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారు చేసే వివిధ రకాల సేవలకు సంబంధించిన ఫోటోలు, వివిధ కార్యక్రమాల గురించి, ఇండియాలో ఉన్న అన్ని రాష్ట్రాలలో అవసరం ఉన్న వారికి బ్లడ్ ఏర్పాటు చేసే వాలంటీర్స్, వివిధ స్వచ్ఛంద సంస్థల ఫోన్ నెంబర్లతో కూడిన మ్యాగజైన్‌ను తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి వీసీ సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజం పట్ల చిత్తశుద్ధితో, స్వార్థ రహితంగా పనిచేసే వారు కనిపించే దేవుళ్ళని, సొసైటీ కోసం మరింత బాధ్యతగా పని చేయుటకు యువత ముందుకు రావాలని, అలాంటి వారికి తప్పకుండా సపోర్ట్ ఇస్తానని అన్నారు. అలాగే యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వారు తయారు చేసిన ఈ మ్యాగజైన్ చాలా ఉపయోగకరమైందని, ఇలా అన్ని రాష్ట్రాల వాలంటీర్స్ కాంటాక్ట్ నెంబర్లు సేకరించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ఎవరికి అవసరం ఉన్న దీని ద్వారా ఆ ఏరియాకు సంబంధించిన వాలంటీర్స్‌ను సంప్రదించి బ్లడ్‌ను ఏర్పాటు చేయవచ్చని, ఇంత చక్కటి మ్యాగజైన్ తయారు చేసిన ఫౌండేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బేబి బాలును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సభ్యులు శ్రీరామ్ కుమార్, అయ్యప్ప ప్రసాద్ పాల్గొన్నారు.

## మణుగూరులో స్ట్రాంగ్ రూం పరిశీలించిన పోలీసు అబ్జర్వర్ స్వపన్ సర్కార్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11 :



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలోని జెడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను పోలీసు అబ్జర్వర్ స్వపన్ సర్కార్ శనివారం సందర్శించి పరిశీలించారు. పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, నోడల్ ఆఫీసర్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావుతో ఈవీఎం, వీవీ పాట్స్ స్ట్రాంగ్ రూం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవేంద్రరావు, ఎన్నికల విభాగం, పోలీసు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11 :

మణుగూరు మండలంలోని బొంబాయి కాలనీ ఎక్సలెంట్ స్కూల్ నందు యూకేజీ విద్యార్థినీ కె.జాన్విక ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2023 నందు చోటు దక్కించుకుంది. ఫాస్టెస్ట్ కిడ్ టూ రిసైట్ అండ్ రైట్ సింబల్స్ ఆఫ్ ఆల్ ఎలిమెంట్స్ ఆఫ్ ది పిరియడిక్ టేబుల్ విభాగంలో ఈ ఘనత సాధించినట్లు 4 నిమిషాల వ్యవధిలో 118 పిరియాడిక్ ఎలిమెంట్స్ చెప్పడంతోపాటు బ్లాక్ బోర్డ్‌పై రాయడం ద్వారా ఈ రికార్డు సాధించినట్లు ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్ యూసఫ్ షరీఫ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్కూల్ ఆవరణలో విద్యార్థినీ కె.జాన్వికను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం జేఎం ఖాన్, బాను ఖాన్, గబ్బర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా దీపావళి సంబురాలు

ఖమ్మం, ప్రభాతవార్త




స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం దీపావళి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలలో ప్రమిదలు వెలిగించారు. కాలుష్య రహిత




బాణాసంచా కాల్చి ఆనందోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వెలుగుల పండుగ దీపావళి అందరి జీవితాలలో వెలుగులు నింపుతుందన్నారు. చిన్నారులకు ఎంతో ఇష్టమైన ఈ పర్వదిన్నాన్ని ప్రమాదరహితంగా జాగ్రత్తలతో జరుపుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల జాగ్రత్తలు పాటించేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్గోలో డెలివరీ కాని వస్తువుల వేలం

### -మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11 :



మణుగూరు డిపో ఆర్టీసీ కార్గోలో డెలివరీ కాని వస్తువులు గుర్తించి వేలం వేయనున్నట్లు డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కార్గో ద్వారా బుక్ చేసుకుని చాలా కాలంగా తీసుకెళ్లని వస్తువులను గుర్తించి ఈ నెల 14 తేదీన సాయంత్రం 4 గంటలకు డిపో ఆవరణలో వేలం వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తమ వస్తువులు కార్గోలో బుక్ చేసుకుని మరిచిపోయిన వారు ఉంటే తగిన ఆధారాలతో డిపోలో సంప్రదించినట్లయితే వారి వస్తువులు గుర్తించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.




## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు

ములకలపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలంలో పోలింగ్ కేంద్రాలు, కంపగూడెం క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలను రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్‌కుమార్ పాల్ శనివారం పరిశీలించారు. మద్యం, డబ్బు తరలించకుండా పటిష్టమైన తనిఖీలు చేయాలని పోలీసులకు సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించి తాగునీరు, మరుగుదొడ్లు సదుపాయం కల్పించాలన్నారు. ములకలపల్లి, పాతగంగారం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల అబ్జర్వర్ గణేష్, జిల్లా మైనార్టీ, ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గద్దం సంజీవరావు, ఎఫ్ఎస్‌టీం ఇన్‌చార్జ్ మోతీలాల్, టీం సభ్యులు పాల్గొన్నారు.

## పాల్వంచ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు

పాల్వంచ ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు అందరూ సాంప్రదాయ వస్త్రాధారణలో పాఠశాలకు హాజరయ్యారు. బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. విద్యార్థులు దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సి-ఇంచార్జ్ నాగబాబు, ప్రైమరీ ఇంచార్జ్ వర్ధిని, పిపిటి ఇంచార్జ్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

**-పురోహిత సంఘం అధ్యక్షులు కైలాస్ శర్మ-నాలుగు మండలాల పురోహిత సంఘం అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక**



*కారేపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :*

విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం 4మండలాల అధ్యక్షునిగా ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవాలయ పూజారి కొత్తలంక కైలాస శర్మను శనివారం ఏకగ్రీవంగా పురోహితుల సంఘం ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన కారేపల్లి శివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల విజయవిఘ్నేశ్వర పురోహిత సంఘం అధ్యక్షులుగా పనిచేసని గుండు రామచంద్రమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అధ్యక్షుని మృతి పట్ల పురోహితుల సంఘం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ తీర్మానం చేశారు. ఎన్నో సంవత్స రాలుగా ఈ ప్రాంతంలో అర్చక వృత్తిని కొనసాగిస్తూ ప్రజల మన్ననలను చూరగొన్నారన్నారు. బాధిత అర్చక కుటుంబానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి అర్చక సంఘం ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అర్చక సంఘం కుటుంబానికి అండగా నిలుస్తుందని తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం ఉసిరికాయపల్లి గ్రామం అర్చకులు కొత్తలంక కైలాష్‌శర్మను కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల విజయవిఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి గణపతిభట్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాక్షులు వెలవలపల్లి సురేష్‌శర్మ, కోశాధికారి గణపతిభట్ల మధుసూదన్‌శర్మ, గౌరవాధ్యక్షులు గణపతిభట్ల వెంకటేశ్వరశర్మ, ముఖ్య సభ్యులు తూములూరి వెంకటశాస్త్రి, చల్లా రామశర్మ, తంగుతుర్తి ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కొత్తలంక కైలాస్‌శర్మ మాట్లాడుతూ.... అర్చక పురోహిత సంఘం అర్చకుల బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తూ సహాయ సహకారాలు అందిస్తానని దేవాలయం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు అందేలా ప్రయత్నం చేస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




## టిడిపి మండల అధ్యక్షులుగా కిలారు సురేందర్



*వైరా,నవంబర్11,ప్రభాతవార్త:*

వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల, పట్టణ కమిటీలను ప్రకటించారు. వైరా మండల అధ్యక్షులుగా కిలారి సురేందర్, సెక్రటరీగా రాచబండ కృష్ణయ్య, సభ్యులు ఆమోదంతో ఏకగ్రీవంగా ప్రకటించారు. వైరా మండల అధ్యక్ష కార్యదర్శులుగా నియమించినట్లు తెలియజేశారు. వైరా పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులుగా మన్యంపల్లి ప్రదీప్, సెక్రటరీగా పరసా రామకృష్ణ నియమించారు. అదేవిదంగా తెలుగు యువత అధ్యక్షులుగా నామ ఆనంద్ నియమించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కొత్తగా ఎన్నికైన పార్టీ సభ్యులను మోత్కూరు వెంకటేశ్వరరావు, మాదినేని రామారావు, సూర్యదేవర వెంకటకృష్ణ, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, చిట్యాల పుల్లయ్య, కోడెదాసు, బోడేపూడి మురళి, సేవా కాంతారావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల గ్రామ కమిటీలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల మహాసభను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

ఈ నెల 24వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి లోని దివ్యాంగుల భవనం వద్ద జరుగనున్న పాలేరు నియోజకవర్గం స్థాయి దివ్యాంగుల ఆత్మగౌరవ మహసభను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పివి చలమయ్య పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ వద్ద దివ్యాంగుల ఆత్మగౌరవ మహసభ వాల్‌పోస్టర్‌లను పోలీసు సిబ్బందితో కల్సి ఆయన ఆవిష్కరించారు. ఈ మహసభ సందర్బంగా గ్రామంలో పెద్దఎత్తున దివ్యాంగులు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహసభలో దివ్యాంగులకు సంభందించిన పలు సమస్యల పరిష్కారం విషయమై చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీలను పూర్తిగా భర్తీ చేయాలని, దివ్యాంగుల చట్టంను అమలు చేయాలని కోరుతూ మహసభలో తీర్మానాలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహసభలలో దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## స్వతంత్ర అభ్యర్దులకు ఎలక్షన్ కమిషన్ రక్షణ కల్పించాలి



*తిరుమలాయపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త :*

పాలేరు లో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్దులకు ఎలక్షన్ కమిషన్ రక్షణ కల్పించాలనీ స్వతంత్ర అభ్యర్దులు విలేకరుల సమావేశంలో శనివారం నిర్వహించారు. ా ఇస్లావత్ రాజేందర్, గుగులోత్ సురేష్‌నాయక్, వాంకుడోత్ తిరుపతినాయక్, ఇస్లావత్ ఠాగూర్‌నాయక్, బహుజన ముక్తి పార్టీ అభ్యర్ధి మట్టి ప్రసాద్ మాట్లాడుతూ ఇస్లావత్ తండా గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్ధి ఇస్లావత్ రాజేందర్‌పై కాంగ్రెస్ కార్యకర్త మాలోత్ నగేష్ భౌతిక దాడి చేయడాన్ని ఖండించారు. ఈ దాడిలో ఆస్తీ నష్టం వాటిల్లిందని నిరుపేదైన తనపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామని, దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ఎలక్షన్ కమిషన్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ గణేష్, ఇస్లావత్ రవి, మట్ట కార్తీక్, గుగ్గిళ్ళ ఉప్పలమ్మ, చిర్ర చిరంజీవి, రాంబాబు, శంకర్, లాల్‌సింగ్, లక్ష్మీ, కొమ్ము లక్ష్మయ్య, నెలమర్రి రాములు, కొమ్ము శ్రీను, ప్రసాద్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శివప్రసాద్‌కు నాయకులు నివాళి



*కారేపల్లి,నవంబర్ 11, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మోకాళ్ళ శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం జరిగిన దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న పాల్గొని ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, టీడీపీ నాయకులు పోలూరి రామారావు, ఈసం నర్సయ్య, నాగేశ్వరరావు తదతరులు నివాళులర్పించారు.

## దిగబడిన కార్గో సర్వీస్ బస్

*కారేపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో కార్గో సర్వీస్ బస్సు పొలాల్లో కూరుకుపోయింది. సరుకు లను రవాణా చేసే క్రమంలో శనివారం ఇల్లందు ఖమ్మం రహదారి మార్గంలో సీతారాంపురం గ్రామం వద్దకు చేరుకున్నది. ఈ క్రమంలో స్మశాన వాటిక వద్ద బస్సు అదుపుతప్పింది. అయితే దాంట్లో అధికలోడు ఉండటంతో బయటకు తీసేందుకు డ్రైవర్ చేసిన కృషి ఫలించలేదు. ఖమ్మం నుండి సంబంధిత ఆర్టీసీ అదికారులు వేరే వాహనం ద్వారా తీసేందుకు కృషి చేస్తున్నారు. సర్వీస్‌కు ఏలాంటి నష్టం వాటిల్లలేదు.

## విశ్వరూప మహాసభకు కదం తొక్కిన వైరా మాదిగలు



*వైరా,నవంబర్11,ప్రభాతవార్త:*

వైరా పట్టణం నుండి ప్రతి వాడ నుండి మాదిగలు తరలారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా మందా కృష్ణ మాదిగ అడుగులు మండల కేంద్రంలో పలు గ్రామాల నుండి హైదరాబాద్‌లో జరిగే ఎస్సీ వర్గీకరణపై మాదిగల విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో మాదిగలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వైరా మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు చిన్న రమేష్ మాట్లాడుతూ మందా కృష్ణమాదిగ అడుగుజాడల్లోనే మాదిగ బిడ్డలందరూ కూడా నడవాలని ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ముందుకు సాగాలని, మహా విశ్వరూప భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో మాదిగలు తరలి వెళుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, సురేష్, నాగభూషణం, విజయ్, వినయ్‌కుమార్, లక్ష్మయ్య, ప్రేమ్‌కుమార్, పమ్మి దాసు, దానేలు, మోష తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప సభకు తరలిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

*కామేపల్లి,నవంబర్ 11, ప్రభాతవార్త :*



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మాదిగల విశ్వరూ. మహాసభకు ఎమ్మార్పీఎస్ కామేపల్లి మండల అధ్యక్షులు పాటి బండ్ల ప్రసాద్ మాదిగ, జిల్లా నాయకులు మామిడాల మోహన్‌రావుల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్బంగా పండితాపురంగ్రామంతో పాటు మండల పరిధిలోని గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు, యువజనులు, మహిళలు ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. తొలుత వారు భారీ ప్రదర్శన నిర్వహించారు.

# వడ్డెర కులస్తులను ఎస్టీలో చేర్చాలి

**-రాష్ట్ర అధ్యక్షులు**

**శివరాత్రి అయిలుమల్లు**

*బచ్చన్నపేట, నవంబరు 11 ప్రభాతవార్త :*

ఏపార్టీ అయితే వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేస్తామని హామీ ఇచ్చే పార్టీకే వడ్డెర కులస్తుల పూర్తి మద్దతు ఉంటుందని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని శ్రీనిధి ఫంక్షన్‌హాల్‌లో వడ్డెర కులస్తుల మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40లక్షలమంది వడ్డెర కులస్తులు ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో వారి సంక్షేమంకోసం పనిచేసే వారికే మద్దతు ఇస్తామన్నారు. అదేవిధంగా ఎస్టీ జాబితాలో చేర్చేవరకు పోరాడుతామన్నారు. ఈసందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా శివరాత్రి రాజు, గౌరవ



అధ్యక్షులుగా గొలుసుల కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివారాత్రి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా దండుగుల రాజు, ఉపాధ్యక్షులుగా కొమనమరాజుల కిష్టయ్య, బోదాస్ నరసయ్య, శివరాత్రి కొమురయ్య, కార్యదర్శులుగా గొలుసుల సమనమయ్య, దండుల రాజు, యాదగిరి, దాసు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా బోదాసు సంపత్, దండ్ల కనకరాజు ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి శివరాత్రి రాజనర్సు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, వెంకటేశ్ శివరాత్రి తిరుపతి, బోదాస్ వెంకటేశ్, దండుగుల వెంకటేశ్, కులపెద్దలు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ కులదైవం శ్రీధన్వంతరీ భగవాన్‌జయంతి వేడుకలు

*పాలకుర్తి, నవంబరు 11 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల అధ్యక్షులు నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సోమశేఖర్ ఆధ్వర్యంలో ధన్వంతరి భగవాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు జంపాల అంజయ్య, గౌరవ అధ్యక్షులు ముక్కెర సోమయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల సోమేశ్వర్, కోశాధికారి జంపాల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, కార్యదర్శి గొల్లపల్లి రాజశేఖర్, సహాయ కార్యదర్శి జంపాల సోమన్న, ప్రచార కార్యదర్శి జంపాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అన్నందాస్ హరీష్, పగిడిపాల శేఖర్, గొల్లపల్లి సాయి, మాజీ అధ్యక్షులు గొల్లపల్లి సోమయ్య, గొల్లపల్లి గణేష్, దామోదర్, సోమనారాయణ, సురేష్, స్వామి, సంతోష్, శ్రీధర్, వంశీ, వెంకటేశ్, సోమనర్సయ్య పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం

*చిల్పూర్, నవంబరు 11 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీరామోజు భాస్కరాచారి వసంత, జనగామ జిల్లా వైద్యాధికారి(డీఎంహెచ్‌వో) డి.రవీందర్‌గౌడ్, భాగ్యలక్ష్మీ కుటుంబ సభ్యులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

## కట్కూరులో అక్రమ మద్యం పట్టివేత


*బచ్చన్నపేట, నవంబరు 11 ప్రభాతవార్త :*

మండలంలోని కట్కూరు గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన మద్యంను శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ. మధుసూదన్, జి.బాబులాల్, వంశీకృష్ణ, బచ్చన్నపేట ఎస్ఐ కంకల సతీష్ పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఐఎంఎఫ్ మద్యం అక్రమ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం కట్కూరు గ్రామానికి చెందిన ముసిని వెంకటయ్య ఇంటిపై దాడిచేయగా అతని వద్దనుంచి ఐఎంఎఫ్ మద్యాన్ని మొత్తం రూ.90వేల విలువైనది స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను చర్యల నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



## మాదిగల విశ్వరూప మహాసభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*రఘునాథపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త :*



మాదిగల చిరకాలం ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తున్న మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ విజయవంతం కొరకు రఘునాథపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆర్‌టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో రఘునాథపల్లి మండలంలోని అన్ని మాదిగ గూడెంల నుంచి మాదిగ ప్రజలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కొయ్యడ మల్లేశ్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు జేరిపోతుల సుధాకర్ మాదిగ, కొడిదేటి కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మచ్చ అబ్బయ్య మాదిగ, సుంచు సురేందర్ మాదిగ, తాళ్లపల్లి ఎల్లయ్య, చింత నరేష్, కొడిదేటి శ్రీనివాస్, ఉడుగుల నర్సయ్య, కొయ్యడ భిక్షపతి, గడ్డం ఆనంద్, కట్కూరి యాదగిరి, మంతపురి అనిల్, ఎంగలి నగేష్, కన్నారపు మల్లేశ్ కొడిసెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏల సుందర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు, ప్రజాప్రతినిధులు

*దేవరుప్పుల, నవంబరు 11 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలంలోని గ్రామాల రైతులు, ప్రజలు కోతులనుంచి పడుతున్న ఇబ్బందులు, రైతుల పంటనష్టం దృష్ట్యా మండల రైతులు ప్రజలు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, బీఆర్‌ఎస్ నాయకులు ఏల సుందర్ దృష్టికి తీసుకరాగా కోతుల స్వైరవిహారం నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని మంత్రి దయాకర్‌రావును బీఆర్‌ఎస్ ముఖ్యనాయకుల ఏల సుందర్‌కు ఇచినచన ఆదేశాల మేరకు తిరుపతి నుంచి పిలిపించి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్‌లతో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని వివిద గ్రామాలలో బోన్‌లు ఏర్పాటు చేయించి కోతులను పట్టించి అడవులలో వదిలేస్తున్న విషయం తెలిసినదే. అందులో భాగంగానే మండలంలోని చిన్నమదూరు గ్రామంలో గత రెండు రోజులుగా కోతులను పట్టిస్తుండగా శనివారం వీక్షించడానికి స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఏల సుందర్‌కి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.



## ఎస్ఆర్ డిజి పాఠశాలలో దీపావళి వేడుకలు

*భూపాలపల్లి, నవంబర్11, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో శనివారం దీపావళి పండుగను పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దీపావళి ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజు జరుపుకుంటామని, దీపాల ప్రకారంను దీపావళి అని ఇంటి ముందు వరస ప్రకారం ఏర్పాటు చేస్తారని అన్నారు. చెడుపై మంచి విజయం సాధించటం సంకేతంగా దీపావళి రోజున లక్ష్మిదేవిని పూజించటం జరుగుతుందన్నారు. తెలుగు నేలపై అత్యంత భక్తి విశ్వాసాలతో జరుపుకునే పండుగ దీపావళి అని విద్యార్థులకు వివరించారు.



## పదవి విరమణ కార్మికులకు బెనిఫిట్స్ అందజేయాలి

*భూపాలపల్లి, నవంబర్11, ప్రభాతవార్త*

పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులకు వెంటనే వాళ్లకు వచ్చే బెనిఫిట్స్‌ను అందజేయాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో 30 ఏళ్ల పాటు వివిధ కేటగిరిలలో పనిచేసి, ఉత్పత్తి ఉత్పాదకతలో భాగస్వామ్యం అయిన కార్మికులు రిటైర్డ్ అయిన అనంతరం వారికి వచ్చే బెనిఫిట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. 2021 జూలై 1 నుండి బొగ్గు గని కార్మికులు 11వ వేతన ఒప్పందం పరిధిలోకి రావటం జరిగిందని, ఆగస్టు 31 లోపు రిటైర్డ్ అయిన వారికి ఇప్పటి వరకు అందజేయలేదన్నారు. రిటైర్మెంట్ అయిన వారికి ఏరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్‌మెంట్ అయిన ఆరు మాసాల వరకు బెనిఫిట్స్ చెల్లించనందున ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌ల నియామకం





**కొత్తగూడెం ప్రభాతవార్త:**
కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్స్‌గా నియమితులైన కమల్ కిశోర్, హరి కిషోర్, గణేష్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణకు నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. కొత్తగూడెం సాధారణ పరిశీలకులు కమల్ కిషోర్ సింగరేణి విశ్రాంతి భవనం పని దినములలో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. 6303743371 ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి సమాచారాన్ని అందించవచ్చని చెప్పారు. ఇల్లందు, పినపాకలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన హరి కిషర్లర్ ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ఐటీసీ విశ్రాంతి భవనం, సారపాక, బూర్గంపహాడ్ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. 6303713285 ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి సమస్యలను తెలియజేయాలని చెప్పారు. అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఎస్.గణేష్ సింగరేణి భవనం నందు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు అందుబాటులో ఉంటారని చెప్పారు. 6303715534 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆమె చెప్పారు.



# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





# సాకేతపురి ఆంజనేయస్వామిని దర్శించుకున్న తోట శివశంకర్‌రావు గురుస్వామి

**సారపాక ప్రభాతవార్త:**
సాకేతపురి ఆంజనేయస్వామిని బ్రహ్మశ్రీ తోట శివశంకర్‌రావు గురుస్వామి దర్శించుకున్నారు. శనివారం సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో హనుమాన్ చాలీసా మండల పారాయణ సందర్భంగా మొదటి రోజు స్వామి సన్నిధిలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం వెంకటేశ్వరరావు నిర్వహించారు. బ్రహ్మశ్రీ తోట శివ శంకర్‌రావు గురుస్వామి వీరు గత నాలుగు, ఐదు దశాబ్దాలుగా ఎన్నో చోట్ల కేరళ సాంప్రదాయ తాంత్రిక పూజ విధానంలో అయ్యప్ప స్వామి పడిపూజ చేస్తూ, తన ఆటపాటల నృత్యంతో సమాజాన్ని, అయ్యప్పలను, ఊరురా చైతన్య పరుస్తూ, సమాజంలో గల మూఢవిశ్వాసాలను ప్రజలకు తెలియజేస్తూ వారిని అజ్ఞానం నుండి విజ్ఞానమునకు దారి చూపిస్తూ హిందూ సమాజమునకు, అయ్యప్పలకు మార్గదర్శనం చేస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్నారు. అటువంటి వారు శనివారం భద్రాచల శ్రీరామున్ని దర్శించుకుని, మార్గం మధ్యంలో గల సాకేతపురి ఆంజనేయ స్వామిని ఆలయమును దర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి సుబ్రహ్మణ్యం, సూర్యకుమారి, నాగమణి, రవితేజ, నాగ అనూష, లక్ష్మీ, హనుమాన్ చాలీసా భక్త బృందం, సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం అశోక్‌నగర్ కాలనీలో వెలసి ఉన్న శ్రీరామభక్తాంజనేయ స్వామి, శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సౌమిత్రి నరసింహాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా 30 రోజులు పాటు శివాభిషేకాలు, ఆకాశ దీపారాధన, ఏకాదశ రుద్రాభిషేకాలు, క్షీరాబ్ధిద్వాదశి తులసీదాత్రి కళ్యాణం, నాగుల చవితి నాడు నాగేంద్రుడికి సంకటహర చతుర్థి నాడు గణపతి స్వామికి అభిషేకం, లక్ష్మీగణపతిహోమం, నవగ్రహ, నక్షత్ర, వాస్తు దోషములు తొలగుటకు నవగ్రహ, నక్షత్ర, వాస్తు, హనుమద్ హోమం సామూహిక వ్రతాలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈ నెల 14 నుండి డిశంబర్ 12వ తేదీ వరకు నెల రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నెల రోజుల్లో పూజల్లో పాల్గొనే వారికి అత్యంత మహిమాన్వితమైన శ్రీహనుమాన్ మహాయం త్రం అందజేయబడు తుందని, అన్ని పూజా కార్యక్రమాలకు గాను రూ.1,601లు దేవాల యానికి చెల్లించాలని భక్తులు 9989 778712, 7989383499 నెంబర్‌ల ను సంప్రదించవలెనని ఆలయ కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# రామయ్యసేవలో ఎన్నికల అబ్జర్వర్‌లు



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్‌లు అజయ్‌లాల్, బాబురాయ్‌లు శనివారం దర్శించుకున్నారు.

వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వీరు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవర ణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ చేశారు.

# ప్రముఖ నటుడు చంద్రమోహన్ మృతిపట్ల సంతాపం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ప్రముఖ చలనచిత్ర నటుడు చంద్రమోహన్ మృతిపట్ల దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కళాకారుడు, టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి శనివారం సంతాపాన్ని ప్రకటించారు. సినీ చలనచిత్ర పరిశ్రమలో 932 సినిమాల్లో విభిన్న రకాల పాత్రలలో హీరోగా కమెడియన్‌గా విలక్షణ నటుడుగా నటించి రాష్ట్ర ప్రభుత్వం చేత ఆరు నంది అవార్డులు కైవసం చేసుకున్న గొప్ప నటుడు చంద్రమోహన్ అని, ఆలయ లేని లోటు సినీ పరిశ్రమకు తీరనిదని, సినీ పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయిందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా చంద్రమోహన్ మృతిపట్ల సంతాపం, వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ సభ్యుడు కర్రి శివకుమార్‌లాల్, స్థానిక ఫోటో గ్రాఫర్ పిలకా నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



# జిల్లా ఓటరు తుది జాబితాను విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి

**కొత్తగూడెం ప్రభాతవార్త:**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల శనివారం జిల్లా ఓటరు తుది జాబితా విడుదల చేశారు. ఈనెల 30వ తేదీన జరుగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గత నెల 4వ తేదీన ఓటరు జాబితా ప్రకటించామని, తదుపరి ఎన్నికల సంఘ మార్గదర్శకాల మేరకు అక్టోబర్ 31వ తేదీ వరకు నూతన ఓటర్ల నమోదుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఉన్న 1095 పోలింగ్ కేంద్రాల్లో 966439 మంది ఓటర్లున్నట్లు చెప్పారు. వీరిలో 471745 మంది పురుషులు, 494650 మంది మహిళలు, ఇతరులు 44 మంది ఉన్నట్లు ఆమె చెప్పారు. నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారందరూ ఈనెల 30వ తేదీన జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారిని అలాగే ఓటరు నమోదులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆమె అభినందించారు.